# ఆ రోజులే వేరు

జరిగిపోయిన కాలాన్ని పదేపదే  గుర్తుచేసుకోవటం మనికి బాగా అలవాటు. మరరిణించిన  వ్యఇక్త మాహనీయుడైనట్లు  గతకాలం  మన దృష్టిలో  ఎఎంతో గొప్పగది. ఆరోజుతే  వేరంటూ ఆరోజుల్ని  ఈరోజులతో. నాటి జీవితాన్ని  నేటి జీవితాలతో పోల్చుకుని బాధపడుతుంటాం.  కావాలంటే, మీ ఇంట్లో  బామ్మగారినో,  తాతగారినో కదిపిచూడండి. ఆరోజులూ  వేరు. పది రూపాయలకి కాసు బంగారం  వచ్చేది.  అర్ధరూపాయకిచ్చేరి బియ్యంగా , అణాకి  అందరం  హెూటల్లో  ఇడ్డెన్లు తినేవాళ్ళం . అప్పుడు  ముసలాయన జీతం  ముడుంబావలా. అయినా  ఎంత దర్జాగా  బతికేవాళ్ళమో, ఎందుకనుకోవటం అసలా రోజులే  వేరు అంటూ గంటసేపు  గతకాలపు వైభవాన్ని కళ్ళకు  కట్టినట్టు వర్ణించి వదుల్తుంది.  వీధిలోకొచ్చి  పదేళ్ళ  కుర్రాడ్రిని పలకరించిండ.  ఫిల్డు ఎలా వుందని అడిగి చూడండి. తెగఫీలయపోతూ అయిదేళ్ళ క్రితం తన  వైభవాన్ని. ఆరోజులే వేరంటూ చెప్పుకొస్తాడు.  ఆరోజుల్లో అమ్మా నాన్నా అస్సలు పోట్లాడుకునే వాళ్ళే కాదు. పక్కింటివాళ్ళ టి.వి. చూసిరమ్మని పనిగట్టుకుని పదేపదే  హింసించే వాళ్ళు. సినిమాల్లో, బస్సులు, రైళ్ళల్లో అస్సలు టిక్కెట్టు అడిగే  వాళ్ళేకారు. ఇంట్లో తెలీకుండా పేరు తెలీని ఇన్నిగారి కొంగు పుచ్చుకుని  సినిమా  లాగించేస్తుండేవాడ్ని. నిక్కరు లేకుండా బయట కొస్తే  అందరూ పుసికీపుసికీ  ముద్దెట్టుకునేవాళ్ళు. కానీ, ఇప్పుడు  ఛఛ..... అసలారోజులే వేరు అంటూ మహా ఇదయిపోతాడు.

కాలమహిమ గొప్పది. జీవన ప్రశామంలో పడి కొట్టుకుపోతున్న పుడు, అపురూపమైన వెన్నో  జారిపోతాయి.  అక్కర్లేనివి మరెన్నో  వచ్చి తగులుకుంటూ వుంటాయి. ‘ ఆ రోజుల్లో  ఈ శరీరం  కండలు  తిరిగుండేది.  నుట యాభై పైన్ల బరువు.  ఒక్క కోడిని కరకరా  నమిలిపారేసేవాడ్ని. మనల్ని  చూస్తే వీధివీదింతి గజ గజా వణికిపోయేది. ఆ కందుల,  ఆ ఆకలి, ఆ జీర్ణశక్తి, ఆ బలం ఏవైనాయో , ఎటుపోయినాయో అర్ధం కాకుండా వుంది ’ అంటాడు మంచానికి  బల్లి లాగా అంటుకుపోయి పడున్న  ఒకప్పటి  పహిల్వానఎ పాపారావు.  అలాగే  ఆరోజున అలా కాకుండా  ఇంకోలాగా చేసుంటే ఈ బతుకు  ఇంకెలా వుండేదోగదాన్న  ఆలోచన  కూడా  అప్పుడప్పుడు  వర్తమానంలో వచ్రరీ

అయికూర్చుంటుంది. ముగ్గురు పిల్ల తండ్రిననిపించుకున్నాక నూజివీడు పిల్లని చేసుకోమంటే ఎలా వుండేదో గదాన్న ఆలోచన అర్థంలేనిదే అయినా అదేమిటో బాధపెట్టక తప్పదు. అలాగే ఆవిడ కూడా 'ప్చ్..... ఆ బ్యాంకు కుర్రాడు బలహీనంగా వున్నాడని వద్దన్నావే గాని, అతగాడ్ని కట్టుకుంటే ఈరోజులన కనీసం ఏజెంటు గారి పెళ్ళాం అవనాన్న అనిపించుకునుండేదాన్నేమో ? దిక్కుమాలిన ఉద్యోగం ఈయనాన్నూ ' అని తిరగమతూ సంగీతంలో వినిపించకుండా గొణుక్కోవడం సాధారణమే అమినా, అర్థంలేని ప్రయాస.

బస్సుల్లో రైల్ళ ప్రయాణాలప్పుడు తరచుగా ఆరోజుల్లో ప్రస్తావన వస్తుంది. అరోజుల్లో ఇన్ని రైళ్ళెక్కడున్నాయి ? ఇంత మంది జనం ఎక్కడున్నారు ? అవసరం అయితే తప్ప ప్రయాణం కట్టేవాల్ళు క&ఆరు. కానీ ఇప్పుడో . హనీమూన్లట, సమ్మర్ టూర్సు, ఎడ్యుకేషనల్ టూర్లుట. పనిలేని ప్రతివెధవా రైలెక్కి కూర్చుంటే రద్దీ పెరక్క ఏమౌతుంది చెప్పండి ? ఇదో రకం. ఆరోజుల్లో దరమ పెబువులు అడక్కుండానే దరమం యేసేవోళ్ళు. మెయిలు బండి ఎక్కితే మూడ్రోజులకి సరిపడా పైసలొచ్చేవి. ఇప4డో ....యెధవ నాయాళ్ళు....పాడినా ఆడినా పైసా ఇవ్వరు.... థూ ! అంటూ ఆనాటి మనుషుల వితరణ వివరించి చెప్తుంటాడు అనుభవజ్ఞుడైన ముష్టివాడు కొత్తగా ఫీల్డులోకొచ్చిన వాడితో .అలాగే పెళ్ళిళ్ళల్లో పదిమంవి కల్సుకున్నప్పుడు కూడా ఆ కాలం కబుర్లు ఎక్కువగా వినిపిస్తుంటాయి. ' ఆ రోజుల్లో పెళ్ళిళ్ళంటే ఎంత దర్జాగా జరిగేవి ? అయిదు రోజులు వూరువూరంతా అదిరిపోయేది. ఆ పెళ్ళిళ్ళు, ఆ ముచ్చట్లు, ఆచారాలూ ఇప్పుడెక్కడున్నాయ్. అసలా రోజులే వేరు ' ఇలాంటి నిట్టూర్పులు ఒక పక్కనయితే ఇంకోవైపు ' నీకు గుర్తుంటే పిన్నీ – ప్రసూన పెళ్ళిలోనేగా పెట్రమాక్సు లైటుదీపాలవాడు పీకలదాకా తాగొచ్చి వంటవాడ్ని వెంటపడి కొట్టింది ' అనంటే ' అయ్యో రాకెందుకు గుర్తులేదూ – సరిగ్గా అప్పుడేగా నీళ్ళకావిడి మోసే జగన్నాథం సుందరమ్మత్తయ్య చంద్రహారం పుచ్చుకుపారిపోయింది " ఇలాంటి ఆరోజుల జ్ఞాపకాలు ఇంకోవైపు వినిపిస్తుంటాయి. జరిగిపోయిన కాలాన్ని గుర్తుకు తీచ్చుకోవటంలో అదోరకం ఆనందం వుంది. నిజమే కాదనలేం. కానీ రాబోయే కాలం కన్నా జరిగిపోయిన కాలంకాన్న నడుస్తున్న కాలమే గొప్పదని భావించాలి. ఈ క్షణం, ఈ నిమిషం మనం తీసుకున్న నిర్ణయం సరైనదయితే జీవిత గతి మారిపోవచ్చు. కొత్త జీవితానికి నాందీవాక్యం కావచ్చు. అంచేత పాత రోజల వైభవాన్ని తట్టుకోవటం, రాబోయే కాంలపైన గుడ్డిగా ఆశల్ని పెంచుకోవటమూ కలలుకనటమూ తగ్గించుకుని ఈరోజు సమస్యల్ని సరైన

పద్ధతిలో పర్షిరించకునే ప్రయత్నం చేస్తే మంచిది. కువరవని , ఇసుకలో ఇంకిపోయిన నీళ్ళగురించి ఆలోచన లాపి దోసిట్లో వున్న నీళ్ళ గురించి ఆలోచించటం శ్రేయస్కరం .... దట్సాల్.....

------- అయ్యిపోయింది -------